నిజామాబాద్ | కామారెడ్డి
వార్త



## ప్రమాదకరమైన మూలమలుపులు

### హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి

**నసురుల్లాబాద్ నవంబర్20 (ప్రభాత వార్త)**

ప్రమాదకరమైన మలుపులు ప్రత్యేక బోళ్ళు ఏర్పాటు చేయండి .నసుల్లాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి జిల్లా నసురుల్లాబాదు మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో ప్రమాదకరంగా మూల మల్పులు బోధన్ బాన్సువాడ నిత్యం ప్రయాణించే ప్రయా ణికులకు ప్రమాదకరంగా ఈ మూలమలుపులు మారాయి. మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చేయాలని నిత్యం ప్రయాణించే వాహనదారులు ప్రజలు కోరు కుంటున్నారు. అలాగే నసురు ల్లాబాద్ అటవీ ప్రాంతంలో రాత్రి సమయంలో ప్రయాణించే ప్రయాణికులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధించిన అధికారులు వెంటనే మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజల కోరుకుంటున్నారు.



## ప్రజా సమస్యలే లక్ష్యంగా..

**బాన్సువాడ, నవంబర్ 20, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహించడం జరిగింది. బాన్స్ వాడ పట్టణ కేంద్రంలో సాయంత్రం 2వార్డ్ కోటగల్లి లో ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వాడ వాడకు కాంగ్రెస్ అని టీపీసీసీ సభ్యులు బాన్స్ వాడ నియోజక వర్గ ఇంచార్జి కాసుల బాల్ రాజ్ అధ్యక్షతన చేపట్టడం జరిగింది. కాలనీ వాసులతో ప్రజలతో కలిసి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో గ్యాస్ సిలెండర్ మద్దతు ధర 500కు ఇవ్వడం జరుగుతుంది. వరంగల్ డిక్లరేషన్ గురుంచి వివరించడం కాలనీ వాసులకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టమే లక్ష్యంగ బాన్సువాడలో కాంగ్రెస్ నాయకులు సుడిగాలి పర్యటనలు నిర్వహించడం గమనార్హం. ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షులు శేఖర్ రెడ్డి మండల అధ్యక్షులు మంత్రి గణేష్ ,అధికార ప్రతినిధి గుడాల నగేష్ , మాజీ వార్డ్ సభ్యులు బిట్ల సూరి ,రాయిస్ డైరెక్టర్ సాయిలు , బాన్స్ వాడ పట్టణ యువజన అధ్యక్షులు మన్సూర్ ,షోయెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన సభాపతి

**బాన్సువాడ నవంబర్ 20 ప్రభాతావార్త**



రోడ్డు విస్తరణ పనులను ఆదివారం పరిశీలించిన తెలంగాణ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి. మోస్రా మండల కేంద్రంలో జరుగుతున్న ప్రదాన రహదారి విస్తరణ పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి. రూ. 6.5 కోట్లతో ప్రస్తుతం ఉన్న రెండు వరుసల రహదారిని మధ్యలో డివైడర్ తో నాలుగు వరుసలుగా విస్తరించడంతో పాటుగా ఇరువైపులా డ్రైన్ లను నిర్మించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అనంతరం మోస్రా, గోవూరు లబ్ధిదారులకు మంజూరైన 4 సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్పీకర్ పోచారం పంపిణీ చేశారు. నాయకులు పోచారం సురేందర్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు స్పీకర్ పోచారం వెంట ఉన్నారు.

## ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అయ్యల సంతోష్

**బాన్సువాడ ప్రభాతావార్త.**



కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఐల సంతోషాన్ని ఆదివారం ఏకంగా ఎన్నుకున్నారు.ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అయ్యల సంతోషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యొక్క రాష్ట్ర ఎన్నికల అధికారులు మోతె సాయన్న,సుశీల్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా అయ్యల సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి మరోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవానికి మద్దతు తెలిపిన మండల అధ్యక్ష,కార్యదర్శిలకు ప్రతి ఒక ఎస్సీ ఎస్టీ ఉపాధ్యా యునికి ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.

## ప్రభుత్వ జాగాలు కబ్జా

**బిచ్కుంద : ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని చౌదరి చెరువు నుండి ప్రధాన కాలువ గల కాలువ కబ్జా చేయడం జరిగింది. ఈ చెరువు కింద ఉన్నటువంటి పంట పొలాలకు నీరు అందించేది ఆ కాలువను కబ్జా చేసి రాత్రికి రాత్రి సిమెంట్ పిల్లర్ను నిర్మించడం జరిగింది. గ్రామపంచాయతీ పరిమిషన్ లేకుండానే రాత్రికి పనులు ప్రారంభించడం జరిగింది. దీనిపై గతంలో పలువురు అభ్యంతరం తెలియజేసి పలు దిన పత్రికలు వార్తలు రాసినప్పటికిని నిర్మాణం ఆగకపోవడం చర్చని య అంశం ఎవడు ఏం చేసుకుంటాడో చేసుకొని మనం మాత్రం పని దర్జాగా చేద్దాం అంటూ ధీమాగా ప్రభుత్వ నాళాలు కబ్జా చేసి మరి నిర్మాణం చేస్తున్న వైనం పలు అభ్యంతరాలకు తావిస్తున్నది అని పలువురు గుసగుసలాడుకుంటున్నారు.





# రోడ్లు చిద్రం.. దారులు రుధిరం

- ★ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం
- ★ యథేచ్ఛగా నాసిరకం పనులు
- ★ నిర్మాణ దశలోనే గుంతలు
- ★ ఇసుక లారీలతో ప్రమాదాలు
- ★ అధికారుల ప్రేక్షక పాత్ర
- ★ ప్రశ్నించని ప్రజా ప్రతినిధులు
- ★ ప్రజా సంఘాల ఆగ్రహం

**నిజామాబాద్ ప్రతినిధి : ప్రభాతవార్త**

తాము ఆడిందే ఆట..పాడిందే పాట అన్నట్టుంది రోడ్డు కాంట్రాక్టర్ల వైఖరి. ప్రజా క్షేమం వారికి పట్టడం లేదు. కాసుల వేటనే ప్రాధాన్యంగా మారింది. నిబంధనలు ఒప్పందాలకే పరిమితం చేశారు. క్షేత్ర స్థాయిలో అమలు చేయడం లేదు. ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారు. ఫలితంగానే నాసిరకం రోడ్డు పనులు జరుగుతున్నాయి. ప్రాణ, ఆర్థిక నష్టం వాటిల్లుతోంది. ప్రశ్నించని పాలకులు, పట్టించుకోని అధికారుల తీరుతో రోడ్ల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు మారింది. రూ.కోట్ల నిధులు "రోడ్డు"పాలు అవుతున్నాయి. ప్రమాదాలు నిత్యకృత్యం అవుతున్నాయి. ఓవర్ లోడ్ ఇసుక లారీలతో నష్టం మరిం త పెరుగు తుంది. బాను స్వాడ, జుక్కల్ నియోజక వర్గాల పరిధిలో రోడ్ల దుస్థితిపై "వార్త" ప్రత్యేక కథనం.

రాష్ట్ర ప్రభుత్వం జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మెయిన్ రోడ్డు నుంచి మెనూర్, డొంగ్లి, కూర్ల, బీర్కూర్ మంజీర నది వరకు రోడ్డు అభివృద్ధికి 2015 సంవత్సరంలో రూ.29.52కోట్ల నిధులు మంజూరు చేసింది. 32కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేయాలని నిర్ణయించింది. అయితే దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు అన్నట్టు.. ప్రభుత్వ నిధులు విడుదలయిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నూతన రోడ్డు ఫలాలు ప్రజలకు అందడం లేదు. నాసిరకం పనులతో కాంట్రాక్టర్లు నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. ఏళ్లుగా పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. నిర్మాణం ఇంకా పూర్తి కాకుండానే రోడ్లు నాశనం అవుతున్నాయి. అంచాలను పెంచి సొమ్ము చేసుకునే దిశగా కాంట్రాక్టర్లు పావులు కదుపుతున్నారు.

**ప్రమాదాలు నిత్యకృత్యం:**

ఇసుక లారీల దెబ్బకు రోడ్లు చిద్రం అవుతున్నాయి. పరిమితికి మించిన లోడ్ రోడ్లు పాడడానికి కారణం అవుతుంది. నాశనమైన దారులపై లారీలు అతివేగం వెళ్ళడం ప్రమాదాలను పెంచుతుంది. అడ్డుకోవాల్సిన ఆర్టీఏ అధికారులు చోద్యం చూస్తున్నారు. మామూళ్ల మత్తులో జోగుతున్నారని జనం వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు.

**ఇవే ఉదాహరణలు:**

- ◆గత కొన్ని నెలల కిందట బిచ్కుంద మండల కేంద్రంలో స్వయం ఉపాధి పొందుతున్న విజయ్ అనే నాయి బ్రాహ్మణ వ్యక్తిని ఇసుక లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆగ్రహం చెందిన జనం ఆ లారీని అక్కడే తగలబెట్టారు. ఏంఎల్ఏ జోక్యం చేసుకొని వైద్యం చేయించారు. ప్రస్తుతం ఆయన కృత్రిమ కాలుతో జీవనం సాగిస్తున్నాడు.
- ◆వాజీద్ నగర్‌లో ఇసుక లారీ ఢీకొని ట్రాక్టర్ పైన ప్రయాణిస్తున్న ఇద్దరు మృత్యువాత పడ్డారు.
- ◆గోపన్ పల్లిలో ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టి ఒకరు మృతి చెందారు.
- ◆గుంతల రోడ్లపై ప్రయణంతో గర్భిణులకు గర్భస్రావం అవుతుందని స్థానిక వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- ◆ఆర్నెల్ల కిందట బోల్లక్ పల్లి వద్ద ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలో పడి తీవ్ర గాయాల పాలయ్యాడు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**బోధన్, నవంబర్20 ప్రభాతవార్త :**



బోధన్ మండలం చిన్న మావంది గ్రామానికి చెందిన గైని ఒడ్డయ్య(50) ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ ఎస్.ఐ.సందీప్ తెలిపారు. మృతుడు వృత్తి రీత్యా వ్యవసాయ కూలీ, కొంత కాలంగా మద్యానికి అలవాటు పడి శనివారం రాత్రి ఇంట్లో మద్యం తాగిన మత్తులో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు త్రాగినట్లు, కుటుంబ సభ్యులు గమనించి వైద్య చికిత్సకై బోధన్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కై జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఈరోజు ఉదయం 9 గంటల ప్రాంతంలో మరణించడం జరిగిందని, మృతుని భార్య గైని పంచు భాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ.సందీప్ పేర్కొన్నారు.

## జడ్పీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే

**బోధన్,నవంబర్20 ప్రభాతవార్త :**



బోధన్ జడ్పీటీసీ పెద్దోళ్ల లక్ష్మి గంగారెడ్డిని బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ పరామర్శించారు. జడ్పీటీసీ లక్ష్మి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి, కాలు ఫ్రాక్చర్ కావడంతో, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షకీల్ ఆదివారం మండలం లోని ఎరాజ్ పల్లి గ్రామంలోని ఆమె నివాసానికి బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ తో కలసి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ రైసస మండల అధ్యక్షుడు బుద్దె రాజేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వి.ఆర్ దేశాయ్, వైస్ చైర్మన్ షకీల్, తెరాస మండల అధ్యక్షుడు నర్సన్న, సీనియర్ నాయకులు రజాక్, ఎంపీటీసీ వెంకన్న, తెరాస నాయకులు గోపాల్, నరేందర్ గౌడ్, చిన్న సాయిలు, కూర్మేరాజు తదితరులు వున్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

**బోధన్,నవంబర్20 ప్రభాతవార్త :**



బోధన్ పట్టణంలోని అంబెడ్కర్ చౌరస్తాలో ఆదివారం తెలంగాణ రైతు సంఘం మహాసభ పోస్టర్లను జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగాధర్ అప్ప, పల్లపు వెంకటేష్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు నవంబర్ 27 నుండి 29 వరకు జరుగుతాయని తెలిపారు. నల్గొండ పట్టణంలో నిర్వహించే మహాసభలకు అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు అశోక్ దావలే, అన్నన్ మొల్ల, అఖిల భారత సహాయ కార్యదర్శి విజ్జుకృష్ణులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో రైతు సమస్యలపై నిరంతరంగా పనిచేయటానికి పాలకులు అనుసరించిన విధానాలను గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలను సమీక్షించి రాబోయే మూడు సంవత్సరాలకు ప్రణాళిక రూపొందించుకోవటానికి మహాసభలు జరుగుతున్నాయన్నారు. 27 న నల్గొండ పట్టణంలో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ మహాసభ కు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూమన్న, దేవేందర్ సింగ్, జిల్లా సహాయక కార్యదర్శి గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నాణ్యతతో నిర్మించాలి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండలంలోని బస్వాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణాన్ని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో కూడిన విధంగా నిర్మించాలని, రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లేష్ మంజుల మల్లారెడ్డి, ఉప సర్పంచ్ బిక్షపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, బిక్కనూర్ మాజీ సర్పంచ్ నాగభూషణ్ గౌడ్, పంచాయతీ రాజ్ అధికారులు మురళి, కాంట్రాక్టర్ రమేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు బీర్కూర్ మండలంలో సభాపతి పర్యటన

**బాన్సువాడ, నవంబర్20, ప్రభాతవార్త**



నేడు బిల్కూరు మండలంలో సభాపతి ప్రచారం శ్రీనివాస్ రెడ్డి పర్యటనలు ఉన్నట్లు వ్యక్తిగతాధికారి మాధవరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి నవంబరు 21 2022న బాన్సువాడ నియోజకవర్గం పరిధి బీర్కూరు మండలంలోని ఈ క్రింది గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా పాల్గొంటారు.

# బట్టలూడదీసి ఉరికించి కొడతాం

- ✳ ఎంపీ అర్వింద్ ఓ అబద్దాలకోరు
- ✳ రాజ్ భవన్ కాదు రాజకీయ భవన్
- ✳ దమ్ముంటే నాపై పోటిచేయు
- ✳ నిప్పులు చెరిగిన పీయూసీ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త**



నిజామాబాద్ ఎంపీ అరవింద్ పొలిటీషియన్ కాదు ఓ పొల్యూషనని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి విమర్శించారు. నిజామాబాద్ నగరంలోని టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియాతో మాట్లాడిన వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే... అరవింద్ అడ్డగోలు చేష్టలతో రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న దుష్టుడు. కేసీఆర్ ది ఫైటర్స్ ఫ్యామిలీ అయితేన, ధర్మపురి అరవింద్ వాళ్ళది ఓ ఛీటర్స్ ఫ్యామిలీ. "ఎంపీ అరవింద్ అబద్దానికి పుట్టిన అడ్డ గాడిద. బూతు పురాణానికి బ్రాండ్ అంబాసిడర్. ఈ వెధవ నోరు తెరిస్తే సొల్లు పురాణం. అరవింద్ ఓ దొంగ, డెకాయిట్, డ్రగ్ ఆడిక్ట్ డర్టీ ఫెల్లో. బడికిపోయే వయస్సు లో బార్ షాపుల చుట్టూ తిరిగిన ఈ బట్టేబాజ్ కు సంస్కారం ఎక్కడినుంచి వస్తుంది? ధర్మపురి కుటుంబమే ఒక అవినీతి కూపం. వాళ్ళు ధరించే దుస్తులు,తినే తిండి కేసీఆర్ పెట్టిన భిక్ష. వాడొక ఫేక్, ఫాల్స్, ఫ్రాడ్ ఎంపీ. అరవింద్ రాజస్థాన్ లో చదువు ఒక ఫేక్. పసుపు బోర్డ్ తెస్తానని రాసిచ్చిన బాండ్ పేపర్ ఫాల్స్. ఆయన చెప్పే మాటలు ఫ్రాడ్. ఆయనో బట్టేబాజ్, బద్మాష్, బడా జూటా ఎంపీ. వాగుబోతు,వదురుబోతు,తాగుబోతు. చదువు, సంజ్ఞ లేని సన్నాసి.సంస్కారం లేని బేవకూఫ్. సీఎం కేసీఆర్ పై , మంత్రి కేటీఆర్ పై, ఎమ్మెల్సీ కవిత పై అడ్డూఅదుపు లేకుండా ఆవాకులు చెవాకులు పేలుతుండు. అది మనిషి అనే వాడు ఉపయోగించే భాషేనా?.కేటీఆర్, కవితను నేరుగా ఎదుర్కొనే దమ్ములేని అరవింద్ బూతు పురాణానికి దిగిండు. పచ్చి అబద్ధాల తో బతుకుతున్న లంగ లఫూట్. అరవింద్ ఒక పేకర్, అతడి అయ్య ఒక బ్రోకర్. ఈ ఎంపీ నిజామాబాద్ జోకర్. అరవింద్ అయ్య ఫాదర్ ఆఫ్ కరెప్షన్. ఫాదర్ ఆఫ్ లయ్యర్. కవిత ఎప్పుడు ఎక్కడ మల్లి ఖార్జున ఖర్గేను కలిశారో నిరూపిస్తావా?.నీ మాటలు అబద్దాలకు పరాకాష్ట. లిక్కర్ స్కామ్ పేరుతో బీజేపీ టక్కరి గేమ్ ఆడుతూ కవితను బ్లేమ్ చేసే కుట్రలు సాగిస్తున్నది.ఇప్పుడు కవిత ఖర్గే తో మాట్లాడారని అభూత కల్పనతో బీజేపీ బ్రోకర్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.అరవింద్ తప్పుడు మాటలకు చెప్పులతో కొట్టడం చిన్న మాట. కవిత వ్యక్తిత్వం ఉన్న ఆడబిడ్డ కాబట్టి చెప్పుతో సరి పెట్టారు. మేమైతే ఎల్లమ్మ గుట్ట చౌరస్తా లో అరవింద్ బట్టలూడదీసి ఉరికిచ్చి కొడతాం. అరవింద్ ఎంపీగా ఈ నాలుగేళ్లలో ఏం చేసాడో, ఎన్ని నిధులు తెచ్చాడో చెప్పాలి. మేము కట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులలో, మిషన్ భగీరథ పథకంలో, మేమిస్తున్న పెన్షన్లు,రైతు బంధు,24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా లో కేంద్రానివి ఎన్ని నిధులున్నాయో చెప్పాలి. పసుపుబోర్డు తేనేందుకు రైతుల కాళ్ళు పట్టుకొని క్షమాపణ చెప్పాలి. సరుకులేని సన్నాసులే మతాన్ని, కులాలను వాడుకుంటారు. తెలంగాణ లో మతాల మంట పెట్టాలని బీజేపీ చూస్తున్నది. కొత్తగా అరవింద్ కులాల కుంపటి రగిలించాలని కుట్ర చేస్తుండు.బీజేపీ నయా కుట్రలో భాగమే కేసీఆర్ కుటుంబానిది కుల దురాహంకారం అని అరవింద్ అంటుండు. కేసీఆర్ కుటుంబానిది కుల దురహంకారం కాదు. సకల కులాల సమ్మేళనం. తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ కుటుంబమేకేసీఆర్ ఫ్యామిలీ జోలికొస్తే ఊరుకోము అరవింద్ ను ఏ గ్రామానికీ రానివ్వం. ఎక్కడ కనపడితే అక్కడ దంచుడే నీ చిల్లర స్థాయికి కవితతో పోటీయా?.నీకు నేను చాలు.నీకు దమ్ముంటే ఆర్మూర్ లో నామీద పోటీ చేయి. నువ్వు ఎప్పుడు పోటీ చేస్తావా, మెత్తగా తన్ని తరీమేద్దామని, నిన్ను పండబెట్టి తొక్కుదామని ఆర్మూర్ జనం నీకోసం వెయిట్ చేస్తుండ్రు. బండి సంజయ్, అరవింద్ లకు హెయిరే కాదు బ్రెయిన్ కూడా లేదు అరవింద్ ఏదో పెద్ద పహిల్వాన్ అయినట్టు, ఏదో దాడి జరిగిందని రాష్ట్ర స్థాయి నిరసనలకు పిలుపునిచ్చిన బండి సంజయ్ కు అసలు దిమాక్ ఉందా?.అరగుండు అరవింద్, బండి సంజయ్ లిద్దరూ బ్రెయిన్ లేని మెంటల్ గాళ్ళు.ఇద్దరినీ ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్చాలి" అని జీవన్ రెడ్డి ఉతికి ఆరేశారు. బీజేపీ నేతలకు బంధాలు,బంధుత్వాలు లేవు. కుటుంబ విలువలు తెలియదు. నైతికత లేదు. ప్రజాస్వామ్యంపై గౌరవం లేదు. ఐటీ, సీబీఐ, ఈడీలు మోడీకి అల్లుళ్లు. జై మోడీ అంటే నై ఈడీ. లేకుంటే విచారణల పేరుతో వేధింపులు. పచ్చని కాపురాలలో బీజేపీ చిచ్చు పెడుతుంది. కోమటిరెడ్డి కుటుంబంలో చిచ్చు పెట్టి ఒకే ఇంట్లో రెండు పొయ్యిలు రాజేసింది. తమిళ సై గవర్నర్ గా కాకుండా బీజేపీ మహిళా మోర్చా ప్రతినిధులా వ్యవహరిస్తున్నారు. రాజ్ భవన్ ను రాజకీయ భవన్ గా మార్చారు. టీఆర్ ఎస్ నేతల ఇళ్లపై బీజేపీ గూండాలు దాడి చేయలేదా?. అప్పుడు గవర్నర్ ఎందుకు స్పందించలేదు?. అరవింద్ ఇంటిపై దాడి జరిగిందో లేదో దాడిపై నివేదిక ఇవ్వాలని డీజీపీని కోరారు. గతంలో జరిగిన దాడులపై కూడా నివేదికలు కోరి ఉంటే ఆమెకు నిజాయితీ ఉందని భావించే వాళ్ళం గత ఆగస్టులో ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బీజేపీ అరాచక మూకలు దాడి చేశాయి. గత జులైలో వరంగల్ లో టీఆర్ ఎస్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఇంటిపై బీజేపీ గూండాలు రాళ్లతో దాడి చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీజేపీ రౌడీ మూకలు పలివెల గ్రామంలో టీఆర్ ఎస్ నాయకులు, కార్యాకర్తల పై రాళ్లు,కత్తులు,కటార్లతో దాడి చేసి గాయపరిచారు. మా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కొట్టి గాయాలపాలు చేశారు.మరి ఈ ఘటనల పై గవర్నర్ ఎందుకు నివేదికలు కోరలేదు?అంటే గవర్నర్ కు సమ న్యాయం పట్టదా? బీజేపీకి ఒక న్యాయం, టీఆర్ ఎస్ లు మరో న్యాయమా? గవర్నర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచుకోవడం లేదు. మోడీ-షాల కమల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. సమావేశంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మరో దక్షిణ కాశీని సందర్శించడం జన్మ ధన్యమైంది : జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి దంపతులు

**బిక్కనూర్, ప్రభాతవార్త**

బిక్కనూర్ మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి దంపతులు, అలాగే హైదరాబాద్ చెందిన అడిషనల్ ఎస్పీ దంపతులు దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మరో కాశిగా బాసిల్లుతున్న సిద్ది రామేశ్వర ఆలయాన్ని దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృ తమని అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని గర్భ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ వందే మహేందర్ రెడ్డి ఎస్పీ దంపతులను శాలువా కప్పి స్వామి వారి ప్రతిమ అందజేసి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీధర్, ఆల య ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, సిద్దే శ్వర్ శర్మ,రాజేశ్వర్ శర్మ, ఆలయ డైరెక్టర్లు తాటి కొండబాబు, సిద్ధారెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

